క్లుప్తంగా

నేడు ఉచితంగా షుగర్ పరీక్షలు

కొల్లాపూర్: పట్టణంలోని మినీ స్టేడియంలో శనివారం ఉచితంగా షుగర్, కొలెస్ట్రాల్ పరీక్షలు చేయనున్నట్లు అపోలో డయగ్నోస్టిక్స్ నిర్వాహకులు రాజశేఖర్ వెల్లడించారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయన్నారు. స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ



కొల్లాపూర్: పట్టణంలోని వీధి వ్యాపారులకు వాసవీ క్లబ్ సభ్యులు ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. వేసవి కాలంలో రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గొడుగులు పంపిణీ చేస్తున్నట్లు వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ అర్థం శ్రీనివాస్ వెల్లడించారు. గొడుగులతో పాటు, వీధి వ్యాపారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్, వనితా క్లబ్ సభ్యులు శ్రీదేవీ, ఆకుతోట శేషయ్య, ఓరుగంటి శ్రీనివాసులు, అర్థం రవి, రాము, కిషోర్, లక్ష్మీ, హేమ తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం



కొల్లాపూర్: మే డే స్ఫూర్తితో బీజేపీ మతోన్మాద విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి పర్వతాలు హాజరై ప్రసంగించారు. మే డే ఉత్సవాలను అన్ని గ్రామాల్లో నిర్వహించాలని సూచించారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుపై పోరాడుతామన్నారు. శివవర్మ, రామకృష్ణ, కార్తీక్, సతీష్, శంకర్, ఖాసీం, రాజు, వెంకటస్వామి తదితరులున్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ

కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్ర కొండారెడ్డిపల్లి గ్రామాల మధ్య రెండు ద్విచక్రవాహనాలు ఢీకొట్టుకోవడంతో రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌కు చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి కల్వకుర్తి ఎస్ఐ రమేశ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కడ్తాల్‌కు చెందిన వెంకటమ్మ, తిరుపతయ్యలు కల్వకుర్తి పట్టణంలోని వారి బంధువు ద్విచక్రవాహనాన్ని తీసుకుని చారకొండ మండలం తుర్కలపల్లిలో ఒక శుభకార్యానికి వెళ్తున్నారు. తాండ్ర కొండారెడ్డిపల్లి గేటు సమీపంలో వెనుక నుంచి మరో ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టడంతో వెంకటమ్మ, తిరుపతయ్యలు వాహనం పైనుంచి కిందపడిపోయారు. వారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించి వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఈ సంఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మన్ననూర్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మన్ననూర్‌లోని లింగమయ్య స్వామి ఆలయం సమీపంలో గ్రామ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని అన్నారు. గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంతలో సాయం అందించడంతో పాటూ అధికార పార్టీ అవినీతి అక్రమాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. అదే క్రమంలో పేద వర్గాలకు అందుబాటులో ఉండేది కాంగ్రెస్ పార్టీ అంటూ గత చరిత్ర, చేసిన అభివృద్ధి గురించి తెలియజేయాలని అన్నారు. హరినారాయణ, రహీం, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, శివాజీ, హీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

పెంట్లవెల్లి: రాష్ట్రం ప్రస్తుతం దోపిడీ రాజ్యంగా మారిందని, ఇష్టానుసారంగా కుటుంబ పాలనతో ప్రజలను, రాష్ట్రాన్ని నట్టేట ముంచుతున్నారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని కొల్లాపూర్ టీడీపీ ఇన్‌చార్జ్ పగిడాల శ్రీనివాసులు అన్నారు. అదేవిధంగా శుక్రవారం పెంట్లవెల్లి మండలంలోని సింగవరంలో మండల టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి టీడీపీ పరిచయ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. కార్యక్రమంలో రామస్వామి, లింగం, కురుమయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కల్వకుర్తి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్మన్ శాంతాకుమారీ, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లికల్లు, రఘుపతిపేట, పంజుగుల, తర్నికల్, మార్చాల, జీడిపల్లి, తోటపల్లి, కల్వకుర్తి పట్టణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మన్, ఎమ్మెల్యే మాట్లాడారు. రైతు సంక్షేమం కోసం రూ.వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. మనోహరా చెన్నకేశవులు, విజయ్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోడేరు: మండలంలోని ముత్తిరెడ్డిపల్లి, సింగాయిపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ చిన్నారెడ్డి, ముత్తిరెడ్డిపల్లి సర్పంచ్ నారమ్మ,సి. ఈఓ ప్రకాష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. యండి ఖాజా, అంజల్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..

చారకొండ: రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధరను చెల్లిస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండలంలోని జూపల్లి రైతువేదికలో శుక్రవారం చారకొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. దళారీలకు అవకాశం లేకుండా పీఏసీఎస్, ఐకేపీ ద్వారా ఇతర వరి కొనుగోలు చేపట్టి మద్దతు ధరను ఏ గ్రేడ్‌కు రూ.2,060, బి గ్రేడ్‌కు రూ.2,040 చెల్లిస్తామన్నారు. ఇటీవల అకాల వర్షాలకు నష్టం వాటిల్లిందని, వాటి వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్, ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, వైస్ ఎంపీపీ బక్కమ్మ, సింగిల్‌విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మార్చాలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీచైర్మన్ శాంతాకుమారీ, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

సద్వినియోగం చేసుకోండి

లింగాల: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పండించిన ధాన్యాన్ని కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. సర్పంచ్ పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజుగౌడ్, సుందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

తాడూరు: వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో అధ్యక్షుడు ఎండీ సమ్మద్‌పాషా అన్నారు. శుక్రవారం మండలంలోని బలాన్‌పల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సీఈఓ ఆంజనేయులు, ఏఈఓ దీపక్, రైతులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల పరిధిలోని సింగవరంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని సింగింల్‌విండో చైర్మన్ విజయరామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విజయరామారావు, వెంకట్, రాముడు, రైతులు పాల్గొన్నారు.



ముత్తిరెడ్డిపల్లిలో..



తాడూరులో..



పెంట్లవెల్లిలో..

ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు

చారకొండ: ప్రతిఒక్కరికీ నాణ్యమైన కంటి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండలంలోని జూపల్లిలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పరిశీలించి, ప్రజలు కంటి పరీక్షలు చేయించుకునే తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కంటి పరీక్షలు చేయించుకున్నారు. మల్లీశ్వరి, విజేందర్ గౌడ్, గుర్వయ్య గౌడ్, వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ప్రారంభం

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్టలో సర్పంచ్ విజయ్‌కుమార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో 80 మందికి చికిత్స చేసి, 26 మందికి కంటిఅద్దాలు పంపిణీ చేసినట్లు డా. వినోద్‌కుమార్ తెలియజేశారు. సర్పంచ్ విజయ్‌కుమార్, మంజుల, సువర్ణ, నిర్మల, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో పరిశీలిస్తున్న వైద్యులు

సీపీఆర్ విధానంపై శిక్షణ

అమ్రాబాద్: వైద్యరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్రాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పోలీస్, ఫారెస్టు, తదితర శాఖల ఉద్యోగులకు సీపీఆర్ విధానంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివ, అమ్రాబాద్ వైద్యాధికారి మణిప్రకాష్ సీపీఆర్ చేసే విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామ్మోహన్ మాట్లాడారు. ఇటీవల పలు చోట్ల గుండె పోటు మరణాలు అధికం కావడంతో ప్రభుత్వం గుండెపోటు నుంచి తక్షణం తేరుకునేందుకు ఈ అవగాహన శిక్షణ సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. ఎంపీడీఓ రామ్మోహన్, ఎంపీఈఓ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద సీపీఆర్‌పై డా.ప్రశాంత్‌కుమార్ వైద్య సిబ్బందికి పోలీస్‌శాఖ సిబ్బందికి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ప్రశాంత్‌కుమార్ మాట్లాడారు. గుండె నొప్పి వచ్చిన వెంటనే ప్రాథమిక చికిత్సగా సీపీఆర్ చేస్తే ప్రాణాన్ని కాపాడుకోచ్చని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్‌లు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

పాదయాత్రను విజయవంతం చేయండి

లింగాల: రోడ్ల మరమ్మతు విషయంలో పాలకులు చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ.. ఈ నెల 29న మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ కోరారు.

కల్వకుర్తి రూరల్: సమాజంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలస్తుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండంలోని ఎల్లికట్టలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఎగురవేశారు. శ్రీకాంత్‌రెడ్డి, పాండుగౌడ్, చంద్రకాంత్‌రెడ్డి, అనిల్ గౌడ్, బాలరాజు, శేఖర్ పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న విజయ్‌కుమార్‌రెడ్డి

వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన

వెల్దండ: మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి వరి, మొక్కజొన్న, ఆముదం తదితర పంటలు తీవ్రంగా నష్టపోయారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారిణి మంజుల ఆధ్వర్యంలో అజిలాపూర్, బైరాపూర్, కుందారంతండా తదితర గ్రామాల్లో పంటలను పరిశీలించారు. పంటలను అంచనా వేసి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామన్నారు. దార్లకుమార్, లక్ష్మమ్మ, భాస్కర్‌రావు, జైపాల్‌నాయక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కల్వకుర్తిలో భాగస్వాములవ్వాలి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని ప్రజలందరూ స్వచ్ఛ కల్వకుర్తిలో భాగస్వాములవ్వాలి భాగస్వాములవ్వాలని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులో తడి, పొడి చెత్త వేరు చేసే విధానమై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను మున్సిపల్ సిబ్బంది వేర్వేరుగా ఇవ్వటంతో వాటిని రీసైక్లింగ్ చేయవచ్చని గుర్తుచేశారు. ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో 'వావ్' అనే సంస్థ ప్రతినిధులు చెత్తను రీసైక్లింగ్ చేసే విధానాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం కాలనీవాసులకు భూమిలో వెంటనే కరిగిపోయే పాలిథిన్ కవర్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కౌన్సిలర్లు చైతన్య, సైదులు, శివ, మహిళా సంఘాల సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రతో ప్రచారం ప్రారంభం

లింగాల: గ్రూపు–1 అభ్యర్థి ఎర్రం యామిని రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. తన అత్తగారి గ్రామమైన లింగాల మండల పరిధిలోని దత్తారం నుంచి గురువారం రాత్రి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. శుక్రవారం మండలంలోని శాయిన్‌పేట, అంబట్‌పల్లి, అవుసలికుంట, కొత్తకుంటపల్లి, జీల్గుపల్లితండా, జీల్గుపల్లి, కోమటికుంట గ్రామాల్లో జనచైతన్య యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో కుళ్లు రాజకీయాలు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా నిరుద్యోగ సమస్యతో యువత తల్లడిల్లి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి జనచైతన్య యాత్రకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాబోవు సాధారణ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా అచ్చంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో ముందుకెళ్తానన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల ఎంప్లాయిస్ అసోసియేషన్, ఉద్యోగుల జాక్ రాష్ట్ర కార్యనిర్వాహకులు యామిని భర్త ఎర్రం గురుమూర్తి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇదే జనచైతన్య యాత్రలో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న గురుమూర్తి

దర్గా వద్ద ప్రార్థనలు

నాగర్‌కర్నూల్ రూరల్: మండల పరిధిలోని పెద్ద ముద్దునూరులో ప్రజలు ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుకోవాలని బీఎస్పీ అసెంబ్లీ నాయకులు కొత్తపల్లి కుమార్ ఆ గ్రామంలోని దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికలప్పుడు ముస్లిం కమ్యూనిటీ సోదరులకు 2 గుంటల పొలం రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని చెప్పారు. గ్రామపెద్దల సమక్షంలో అక్కడ దర్గాను నిర్మించారని, కొంత మంది ఈ స్థలం మీది కాదని రాద్ధాంతం చేస్తున్నారని వాపోయారు. ఈ స్థలంపై రాజకీయం చేయడం తగదన్నారు. బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, నాగార్జున, కళ్యాణ్, ఎంఖాజామైనుద్దీన్, కరీం, సలీం, యాసీం పాష, గౌస్ పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99516 02829

మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222

నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785

వనపర్తి జిల్లా: 90100 68317

జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603

నారాయణపేట జిల్లా: 90109 62007

Office mail : advtmbnr@gmail.com

భిక్షాటన చేస్తూ వీఓఏల నిరసన



పెద్దకొత్తపల్లి మద్దతు తెలిపిన జూపల్లి



నాగర్‌కర్నూల్‌లో సమ్మె నిర్వహిస్తున్న వీఓఏలు

నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఐకేపీ వీఓఏల చేపట్టిన సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది.

మద్దతు తెలిపిన జూపల్లి

- పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న వీఓఏలకు మద్దతుగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీఓఏలను ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.
- ఉప్పునుంతలలో వీఓఏల సమ్మెకు శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి మద్దతు తెలిపారు.

– 'సాక్షి' నెట్‌వర్క్

తాగునీటి సమస్య పరిష్కరించాలని రాస్తారోకో



అనంతవరంలో రాస్తారోకో చేస్తున్న ప్రజలు

బల్మూర్: మండల పరిధిలోని అనంతవరంలో నీటి సమస్యను నిరసిస్తూ శుక్రవారం గ్రామస్తులు ప్రధాన మార్గంపై రాస్తారోకో చేపట్టారు. 10 రోజుల నుంచి నీటి సమస్య ఉన్నా.. గ్రామ పంచాయతీ వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మిషన్ భగీరథ నీరు ఎప్పుడు వస్తుందో రాదో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. పంచాయతీ వారిని, అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య సత్వరమే పరిష్కరించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

నేడు మన్ననూర్‌కు గద్దర్ రాక

మన్ననూర్/అమ్రాబాద్: 'భారత రాజ్యాంగ పరిరక్షణ' అనే అంశంపై శనివారం మన్ననూర్‌లో నిర్వహించనున్న చర్చావేదికకు, అలాగే ఆదివారం అమ్రాబాద్‌లోని బహిరంగసభకు ముఖ్యఅతిథిగా ప్రజాగాయకుడు గద్దర్ హాజరుకానున్నారని నల్లమల యురేనియం తవ్వకాల వ్యతిరేక జేఏసీ కన్వీనర్ నాసరయ్య, కళాకారుడు మురళి, ఎల్లస్వామి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్, మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చర్చావేదిక, బహిరంగ సభకు అన్నివర్గాల ప్రజలు హాజరుకావాలని కోరారు.

ఎమ్మెల్యేకు సన్మానం

వంగూరు: కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు శుక్రవారం వంగూరు మండల ప్రజాప్రతినిధులు సన్మానం చేశారు. ఎల్లికల్– రంగాపూర్ గ్రామాల మధ్యలో రూ.1.2 కోట్లతో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేసిన సందర్భంగా కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డితో పాటు నర్సింహరెడ్డి తదితరులు సన్మానం చేశారు. కల్వర్టు నిర్మాణంతో వంగూరు మండలంలోని రంగాపూర్, కోనాపూర్, ఉల్పర తదితర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, గువ్వలకు కృతజ్ఞతలు తెలిపారు.

పౌష్టికాహార లోపాన్ని అధిగమించాలి



కల్వకుర్తి టౌన్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలు పోష్టికాహార లోపాన్ని అధిగమించేలా అధికారులు కృషి చేయాలని కౌన్సిలర్ భోజిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్, శివాలయం వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు, కిశోర బాలికలకు పోష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం ప్రీ స్కూల్ ద్వారా చిన్నారులకు చదువుపై ధ్యాస పెట్టేలా చూస్తామని కల్వకుర్తి ప్రాజెక్టు అధికారి వెంకటమ్మ అన్నారు. కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నింటిని అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం చిన్నారుల తల్లులకు, పిల్లలకు బాలామృతాన్ని అందజేశారు. సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

భరోసా సభ వాల్‌పోస్టర్ విడుదల



తెలకపల్లి: తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు రెడ్డపాకుల శివశంకర్ అన్నాడు. శుక్రవారం మండల కేంద్రం తెలకపల్లిలోని నెహ్రూ చౌరస్తాలో బీఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మోహన్‌రెడ్డితో కలిసి భరోసా సభ వాల్‌పోస్టర్ విడుదల చేశారు. బీఎస్పీ తెలంగాణ భరోసా సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. మే 7న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్‌కుమారి మాయావతి హైదరాబాద్‌కు వస్తున్నారని ఈ భరోసా యాత్రలో ఆమె పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో శివశంకర్, మోహన్‌రెడ్డి, బాలనాగయ్య, మొగులాల్, మల్లేష్, బాలయ్య, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ భరోసా వాల్‌పోస్టర్లను మండల అధ్యక్షుడు దుర్గస్వామి తదితరులు విడుదల చేశారు.

సౌకర్యాలు కల్పించాలి

నాగర్‌కర్నూల్ రూరల్: ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ నుంచి నిర్వహిస్తున్న సదరం క్యాంపు వద్ద సౌకర్యాలు కల్పించాలని దివ్యాంగుల సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతం డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ల కోసం ఆరోగ్య పరీక్షలకు వెళ్తున్న దివ్యాంగులు సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఉదయం 10 గంటలకే దివ్యాంగులను రప్పించి ఒంటి గంట వరకు ఆస్పత్రికి అధికారులు రాకపోవడంతో పడిగాపులు కాయాల్సి వచ్చిందని ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు సదరం క్యాంపు వద్ద సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



అచ్చంపేటలో నిరసన

అచ్చంపేట రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం పూర్తయ్యిందని, రెగ్యులరైజేషన్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజేశ్వర్ కోరారు. శుక్రవారం అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక దీక్ష చేపట్టారు. అంతకు ముందు పట్టణంలోని ప్రధాన రహదారి వెంట నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రదీప్, గంగారం, మహేష్, శ్వేత, మంజుల, భీముడు, విష్ణు, నాగేష్, సురేందర్, శేఖర్, సమీర్, హరి, బాలస్వామి పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. వివిధ కారణాలతో మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలను ఆదుకోవాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. శిబిరంలో పవన్, భాస్కర్‌గౌడ్, సత్యనారాయణ శర్మ, మల్లేష్, బిచ్చయ్య పాల్గొన్నారు.

కల్వకుర్తి రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని టీఎన్‌జీఓ డివిజన్ కోశాధికారి లింగం డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలోకి దిగారు.

తాడూరు: మండల కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ జూనియర్ అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె శుక్రవారం ప్రారంభించారు. వీరాచారి, మౌనిక పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో శుక్రవారం రోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. సాయికృష్ణ, హర్షిని, దిలీప్ పాల్గొన్నారు.

తెలకపల్లి: జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు మండలంలో 22 మంది స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మెకు దిగారు. కాశీం, భాస్కర్, పరశురాములు, శ్రీకాంత్, రాజు, అనిత, కృష్ణవేణి, సరిత, లక్ష్మీ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శుల సమ్మె కొనసాగించారు. బాలకృష్ణ, బాలరాజు, రాజు, రాజేందర్, రాఘవేందర్, ప్రసన్న, రవి, శివకుమార్ పాల్గొన్నారు.

వెల్దండ: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపడుతున్నారు.

ఊర్కొండ: తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సమ్మెకు దిగారు. ప్లకార్డులతో నినాదాలు చేశారు.

బిజినేపల్లి: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. నరేందర్‌రెడ్డి, శ్రవణ్, రవి, సురేష్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో పంచాయతీ కార్యదర్శులు